# -: ముద్దు :-

రచన :
శ్రీ తమ్మిశెట్టి రామారావు.

(గత సంచిక తరువాయి)

"ఏమిటండి! మీరు మరీను చల్లకివచ్చి, ముంతదాస్తున్నట్లు మాట్లాడుతున్నారు" అంది శ్యామల.

క్రిష్ణకి కొంచెం ధైర్యం వచ్చింది ఆమెకళ్ళలోకి సూటిగా చూస్తూ అన్నాడు.

"ఒక ముద్దు"

"యూసిల్లీ! ఏమిటండి ఆమాటలు" అంది శ్యామల.

"అందుకేనండీ! నేను మొదటే చెప్పాను" కొంతసేపు సిగ్గుపడి నిలబడి పోయింది శ్యామల. తర్వాత ఆలోచించుకుని అంది___

"సరే కథరాయండి! చూద్దాం!"

"అయితే ఎల్లుండి సరిగ్గా యీటైంకి వచ్చెయ్యండి. మీగురించి ఏదురు చూస్తుంటాను." అన్నాడు క్రిష్ణ.

♦ ♦ ♦

జరిగింతంతా విని "ఇది జరిగేపని కాదు" అన్నాడు శేషగిరి.

"ఎందుకు కాదు? కథ రాసిస్తే చూద్దాం! అందిగా" అన్నాడు క్రిష్ణ.

"బెట్ కలుపుతున్నాను నిజంగా శ్యామలే నీకు ముద్దు ఇచ్చిన రోజులకి నేను నీకు పాతిక రూపాయలిస్తాను లేక పోతే నాకు నీవు ఐదురూపాయ లీయగలవా?" అన్నాడు.

"అలాగే రేపు ఉదయం తొమ్మిది గంటలగి నారూంకి వచ్చిచూడు. మరొక మనిషి ఇక్కడ మసులు తున్నట్టు శ్యామలకి అను మానం రాకూడదు నీవు ఎక్కడైనా నాకొక్కని కిటికీలోంచి చూడు నేను చెప్పినట్టు జరక్కపోతే నీకు ఐదుకాదు, పదిరూపాయలిస్తాను" అన్నాడు క్రిష్ణ.

"ఓ-కే అంటే ఓ-కే" అనుకున్నారిద్దరూ.

♦ ♦ ♦

క్రిష్ణగదిలో పచార్లు చేస్తున్నాడు. శ్యామల ఇంకా రాలేదు. టైం వంక చూసుకున్నాడు. తొమ్మిదింపావు కావస్తోంది క్షణ క్షణానికి క్రిష్ణ మనసు వూహాతరంగాల్లోకి తేలిపోతోంది.

తను ఇప్పుడొక ఘనకార్యం చేయబోతున్నాడు. రెడ్ రోజా! కాలేజీ బ్యూటీ! ఏ విషయంలోనూ ఎవరినీ లెక్క చేయని అందాల రాణి! తనగదికి స్వయంగా వచ్చి తియ్యని ముద్దు ఇవ్వబోతోంది. తనజన్మ పావనం అవబోతోంది.

తన కార్యక్రమానికి ఏ ఆటంకమూ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు క్రిష్ణ. ఇక పోతే శ్యామల తన దగ్గరికి వచ్చినపుడు ఏవిధంగా ముద్దు పెట్టుకోవాలో ఆలోచిస్తున్నాడు,

రాజేష్‌ఖన్నా హేమమాలిన్ని ముద్దుపెట్టుకున్నట్టా? లేక రాజబాబు రమాప్రభను ముద్దుపెట్టు కున్నట్టా? లేక ఎవర్‌గ్రీన్ హీరో అక్కినేని నాగేశ్వరరావు వయ్యారితార వాణిశ్రీని ముద్దు పెట్టు కున్నట్టా?

ఏ టైపుకిస్ అయితే బావుంటుందో ఆలోచిస్తూనే వున్నాడు.

అంతలో వయ్యారం వలకబోసుకుంటూ వచ్చింది శ్యామల అప్పగుండెల్లో దడ మొదలైంది. శ్యామల తిన్నిగా క్రిష్ణ దగ్గరికి వచ్చింది.

"కథ రాసారాండీ?" అంది చిరునవ్వుచిందిస్తూ.

"భలేవారండీ! మీరు రాయమనడం, నేను రాయకపోవడంనా? ఇదిగోనండీ కథ మంచి థీమ్ దొరికింది చప్పునకథ రాశేసాను" అంటూ కథ ఆమెకివ్వబోతూ వెనక్కి తీసుకున్నాడు.

"కథ చూడ నివ్వండి" అంది శ్యామల.

"అదేం కుదరదు ముద్దిస్తేనే" అన్నాడు క్రిష్ణ కాకకంగా.

---

డనై, వేరే జన్మలో ఏజీవునిగా జన్మిస్తానో? అదాజీవుని మంచి వల్ల-తానుచేసే సత్కర్మ వల్ల కలుగుతుంది అన్నాడు.

'అయితే క్రిమి-కీటకాలు ఏమి కర్మచేస్తాయంటావ్?'

'అవికూడా ఒకరికి ఉపయోగపడతాయ్'

నీ వల్ల మంచి నీతికథ విన్నాం-మాలో అజ్ఞానం నశించింది.

అసలైన విజ్ఞానం తెల్సుకున్నాం. మరిమేం వెళ్ళొస్తాం. శలవ్ అన్నాం.

"లేడీస్ ఫస్ట్ ఇది మహిళాసంవత్సరం కూడాను. ముందు నామాటే చెల్లాలి." గోముగా అంది శ్యామల.

"సరే ఇస్తున్నాను మరి ముద్దు ఇస్తారు కదూ" అంటూ క్రిక్కెట్టు ఆమె చేతి కందించాడు క్రిష్ణ.

"క్షణం కళ్ళుమూసుకోండి" అంది శ్యామల.

"ముద్దిస్తున్నారా?" అన్నాడు కళ్ళు మూసుకుంటూ క్రిష్ణ.

"ఇప్పుడు కళ్ళు తెరవండి!" అంది శ్యామల.

కళ్ళు విప్పి చూశాడు క్రిష్ణ.

శ్యామల చేతిలో ఏదోస్లిప్ వుంది. అది అంతవరకూ ఆమెజాకెట్టులో దాచివుంచింది. ఒకసారి గాలిలో దాన్ని ముద్దు పెట్టుకుని క్రిష్ణ చేతిలో పెట్టి విసురుగా వెళ్ళిపోయింది. "టా! టా!" అంటూ.

అందులో "ఒక ముద్దు" అని రాసి వుంది. నిలువునా నీరైపోయాడు క్రిష్ణ.

ఇదంతా గమనిస్తున్న శేషగిరి, అతని బృందం కళ్ళు తేలేశారు. శ్యామల చాలా చమత్కారిలా వుందన్నారు వాళ్ళలో కొందరు. ఒక ప్రక్క పందెం నెగ్గినందుకు శేషగిరి సంతోషించాడు.

ఒక సారిగా వాళ్ళంతా క్రిష్ణచుట్టూమూగారు, క్రిష్ణని వుడికించడం మొదలుపెట్టారు. క్రిష్ణ వాళ్ళని తప్పించుకుని బయటికి గబగబనడిచాడు 'నాపందెం' అంటూ వెనుక పరిగెత్తాడు శేషగిరి.

★

# గత నెల కథాంజలి క్విజ్‌కి జవాబులు:

1. ఎడెన్ గార్డెన్
2. శార్దూర్ జంగ్
3. బీహార్
4. రాజనారాయణ్
5. మురోక్కోఫాల్
6. రవీంద్రనాద్ ఠాగూర్
7. అమర్-అక్బర్-ఆథోని
8. నేవల్ ట్రాక్ అపోషియేషన్
9. కో కో కోల
10. రాయలసీమ ఎక్స్‌ప్రెస్

(8)




(మా స్టుడియో ప్రతినిది: ఎ. ఆర్. రామప్రసాద్)

## "కవితా ఆర్ట్ ప్రొడక్షన్స"

ప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత శ్రీ డి.వి. యస్. రాజు గారు కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద ఈస్టమన్ కలర్‌లో శోభాయమానంగా నిర్మిస్తోన్న తొలి తాజా చిత్రం తాలూకు షూటింగు గత నెల ఊటీ పరిసరాల్లోనూ, కూనూరు టీ ఎస్టేట్‌లోనూ జరిగింది; శోభన్ బాబు, జయసుధ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య మున్నగు తారలు పాల్గొన్న ఈ ప్రథమ షెడ్యూల్లో 'మంచోడు దొరికాడు' అనే పాటను శోభన్ బాబు, జయసుధలపై చిత్రీకరించారు. 'గున్నా గువ్వల చెన్నా' అనే మరో పాటను జయసుధ మీద పిక్చరైజ్ చేయటం జరిగింది, చిత్రకథకు సంబంధించిన కొన్ని ముఖ్య సన్నివేశాలను కూడా చిత్రీకరించారు.

అటుపై ద్వితీయ షెడ్యూలు ప్రకారంగా డిసెంబరు ఒకటవ తేదీ నుండి ఊటీలోనూ, నీలగిరి శిఖరాగ్రం మీదనూ, దొడ్డబెట్టలోనూ శరవేగంగా షూటింగ్ సాగుతోంది. 50 మంది నృత్య తారలతోనూ, 200 మంది జూనియర్ ఆర్టిస్టులతోనూ, చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటీనటులందరితోనూ 'హోలి' పండుగకు సంబంధించిన నయనానందకరమైన నృత్య సన్నివేశాన్ని 'రంగు రంగుల పండుగ–యిది రామ చక్కని పండుగ!

చిలకలు గోరింకలు–జోడు కలిశాయి కనువిందుగ' అనే పాటతో ఊటీ సహజసౌందర్యాన్ని జోడిస్తూ భారి యెత్తున చిత్రీకరించారు.

అన్ని అలంకరణలతో ఈ చిత్రాన్ని రమణీయంగా రూపొందించి విశాలాంధ్ర ప్రజలకు త్వరలో అందజే